జగమంతా రామమయం

రామంతాపూర్ నెహ్రూనగర్‌లో నల్ల పోచమ్మ దేవాలయం వద్ద అన్నదానం చేస్తున్న మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్

హబ్సిగూడలోని ఐసీఎస్ఈలో కౌన్సిల్ ఫర్ ది ఇండియన్ స్కూల్ సర్టిఫికెట్ ఎగ్జామినేషన్ సెంటర్ ఫర్ ఎక్స్‌లెన్స్‌ను ప్రారంభిస్తున్న కర్ణాటక డిప్యూటీ సీఎం డీకే.శివకుమార్, ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ చేతన హరీశ్ – ఉప్పల్

అయోధ్యలో బాల రాముడి విగ్రహ ప్రతిష్ఠ సందర్భంగా

- వైభవోపేతంగా కల్యాణోత్సవాలు
- అన్నదాన కార్యక్రమాలు
- మార్మోగిన శ్రీరామనామం
- పులకరించిన ఊరు వాడ

రామాలయంలో పూజలు చేస్తున్న ఉప్పల్ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి, ఆలయ కమిటీ ప్రతినిధులు



ఓల్డ్ మల్కాజిగిరిలోని రామాలయంలో పూజలు చేస్తున్న ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

మేడ్చల్ జోన్ బృందం, జనవరి 22 : రామనామం ప్రతిధ్వనించింది. ఆధ్యాత్మికత వెల్లివిరిసింది. రామయ్య సేవలో తరలించింది. అయోధ్యలో బాల రాముడి విగ్రహ ప్రతిష్ఠాపన సందర్భంగా సోమవారం నియోజకవర్గంలోని ఐదు మండలాలు, ఏడు మున్సిపాలిటీలు, మూడు కార్పొరేషన్‌లలో కల్యాణోత్సవాలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఆలయ కమిటీలు, కాలనీ సంక్షేమ సంఘాల ఆధ్వర్యంలో శ్రీ సీతారాముల కల్యాణోత్సవాన్ని వైభవోపేతంగా నిర్వహించారు. అనంతరం అన్నప్రసాద వితరణ చేశారు. గ్రామాలు, పట్టణాల్లో వార్డుల వారీగా శోభాయాత్రలను నిర్వహించారు. అయోధ్యలో బాలా రాముడి విగ్రహ ప్రతిష్ఠను వీక్షించేందుకు భారీ ఎల్ ఈడీ తెరలను ఏర్పాటు చేశారు. పలు చోట్ల హోమాలను నిర్వహించారు. సాయంత్రం భక్తి శ్రద్ధలతో దీపారాధన చేశారు.

మల్కాజిగిరి నియోజకవర్గంలో..

మల్కాజిగిరి, జనవరి 22: రాములవారి దీవెనలు అందరికి ఉంటాయని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. అయోధ్యలో బాలరాముడి విగ్రహ ప్రతిష్ఠ సందర్భంగా సోమవారం మల్కాజిగిరి, అల్వాల్ సర్కిళ్లలోని రామాలయంలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంబీసీ మాజీ చైర్మన్ నందికంటి శ్రీధర్, కార్పొరేటర్లు సబితాకిశోర్, శాంతిశ్రీనివాస్ రెడ్డి, శ్రావణ్, రాజ్‌జితేంద్రనాథ్, మాజీ కార్పొరేటర్ జగదీష్‌గౌడ్ పాల్గొన్నారు.

- నేరేడ్‌మెట్: ఆనంద్‌బాగ్ చౌరస్తాలోని శ్రీ లక్ష్మి వేంకటేశ్వరస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కరసేవకులను దేవాలయ కార్యనిర్వాహణాధికారి రవీందర్ రెడ్డి, ప్రధాన అర్చకుడు ముడుంబై వేంకట రమణాచార్యులు, తులసి వేంకట రమణా చార్యులు కలిసి సత్కరించారు. వినాయకనగర్‌లోని వినాయక దేవాలయంలో కార్పొరేటర్ రాజ్యలక్ష్మి ప్రత్యేక పూజలు నిర్వహించి, అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఉప్పల్ నియోజకవర్గంలో..

ఉప్పల్ , జనవరి 22 : అయోధ్యలో రాముడి విగ్రహ ప్రాణ ప్రతిష్ఠ సందర్భంగా నియోజకవర్గంలోని శ్రీరాముడి ఆలయాల్లో పూజలు నిర్వహించారు. స్క్రీన్ ద్వారా అయోధ్య బాలరాముడి ప్రాణ ప్రతిష్ఠను వీక్షించారు. ర్యాలీలు నిర్వహించి, అన్నదానం చేశారు. పలువురు చిన్నారులు, శ్రీరాముడు, ఆంజనేయ స్వామి వేషధారణలో కనువిందు చేశారు. అలాగే చిలుకానగర్ గుట్టపై నిర్వహించిన పూజల్లో మాజీ ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి పాల్గొన్నారు.

- రామంతాపూర్: నెహ్రూనగర్‌లోని నల్ల పోచమ్మ ఆలయం వద్ద అన్నదాన కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ హాజరై ప్రారంభించారు.
- హబ్సిగూడ, చిలుకానగర్ ప్రాంతాల్లోని శ్రీరాముడి ఆలయంలో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. ప్రత్యేక పూజా కార్యక్రమాలు, అన్నప్రసాద వితరణలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రాగిడి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ గీతాప్రవీణ్ ముదిరాజ్, రామాలయ చైర్మన్ గాయం శ్రీధర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.
- కాప్రా/మల్లాపూర్ : మీర్‌పేట్ హెచ్‌బీకాలనీ, మల్లాపూర్ డివిజన్‌లోని ఆలయాల్లో జరిగిన పూజా కార్యక్రమాల్లో కార్పొరేటర్ ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ జి.శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.
- మల్లాపూర్ డివిజన్ కేఎల్‌రెడ్డినగర్ కాలనీ ఆంజనేయస్వామి ఆలయంలో శ్రీరాముడి పూజా కార్యక్రమంలో కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కీసరగుట్టలో శ్రీ రాముడికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న వేదపండితులు

శామీర్‌పేట మండలం అలియాబాద్ రామచంద్ర స్వామి ఆలయంలో జరిగిన కల్యాణోత్సవంలో పాల్గొన్న భక్తులు

శ్రీ వీరాంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న పీర్జాదిగూడ మేయర్ వెంకట్‌రెడ్డి, కార్పొరేటర్లు అనంతరెడ్డి, హరిశంకర్‌రెడ్డి తదితరులు

చిలుకానగర్ గుట్టపై నిర్వహించిన పూజలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి

రామంతాపూర్ టీవీ స్టేషన్.. నల్ల పోచమ్మ దేవాలయం వద్ద బాలరాముడి చిత్రపటానికి పూజలు చేస్తున్న శివాజీయూత్ అసోసియేషన్ ప్రతినిధులు

యాప్రాల్‌లో అన్నదానం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

ఉద్యోగ, కార్మిక సంఘాల సమ్మె నోటీస్

కాప్రా, జనవరి 22: కేంద్రంలో బీజేపీ అనుసరిస్తున్న ప్రజా, కార్మిక, రైతు, వ్యవసాయి కూలీల వ్యతిరేక విధానాలకు నిరసనగా జాయింట్ ప్లాట్‌ఫాం ఆఫ్ ట్రేడ్‌యూనియన్స్ కార్మిక సంఘాలు, వివిధ రంగాల ఉద్యోగసంఘాలు, అఖిల భారత ఫెడరేషన్లు ఫిబ్రవరి 16న కార్మికుల సమ్మెతో పాటు గ్రామీణ భార త్‌బంద్ నిర్వహించాలని నిర్ణయించారు. ఈ మేరకు సోమవారం జీహెచ్ ఎంసీ ప్రధాన కార్యాలయంలో సమ్మె నోటీస్ ఇచ్చినట్టు కాప్రా సర్కిల్ పారిశుధ్య కార్మిక సంఘం నేత కూర్మన్న తెలిపారు. దేశవ్యాప్త సమ్మెలో జీహెచ్ఎంసీ ఉద్యోగ, కార్మిక సంఘాలు, పారిశుధ్య సంఘాలు పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు.

నేడు జడ్పీ సర్వసభ్య సమావేశం

మేడ్చల్ కలెక్టరేట్, జనవరి 22: మేడ్చల్–మల్కాజిగిరి జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం మంగళవారం నిర్వహిస్తున్నట్లు సీఈఓ దేవసహాయం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా పరిషత్ చైర్మన్ మలి పెద్ది శరత్‌చంద్రారెడ్డి అధ్యక్షతన ఈ సమావేశం జరుగుతుందని, జిల్లా కలెక్టర్ గౌతమ్‌తో పాటు జిల్లా స్థాయి అధికారులు హాజరవుతారని పేర్కొన్నారు. అన్ని శాఖల అధికారులు పూర్తి సమాచారంతో హాజరు కావాలని సూచించారు.

ప్రతి ఫిర్యాదుపై అధికారులు స్పందించాలి

మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్

మేడ్చల్ కలెక్టరేట్, జనవరి 22 : ప్రజావాణిలో వచ్చిన ప్రతి ఫిర్యాదుకు అధికారులు స్పందించి పరిష్కరించాలని మేడ్చల్–మల్కాజిగిరి కలెక్టర్ గౌతమ్ అన్నారు. సోమవారం జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణిలో కలెక్టర్ ప్రజల నుంచి అర్జీలను అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజావాణి ఫిర్యాదులను పెండింగ్‌లో పెట్టకుండా సంబంధిత అధికారులు వెంటనే పరిష్కరించాలని సూచించారు. 77 అర్జీలు అందాయని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి, ఆర్డీవో హరిప్రియ, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణిలో ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరిస్తున్న కలెక్టర్ గౌతమ్

నివాళి..

తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్రం స్ఫూర్తి ఆధ్వర్యంలో గిడుగు వెంకట రామ్మూర్తి వర్ధంతి, ఇటలీ సిద్ధాంతకర్త ఆంటోనియా గ్రాంసీ జయంతిని ఏఎస్‌రావునగర్ డివిజన్ కమలానగర్‌లోని ఎన్వీ భాస్కర్‌రావు భవనంలో సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారి చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో స్ఫూర్తి సభ్యులు రవి, యాదగిరిరావు, శ్రీమన్నారాయణ, శ్రీనివాస్‌రావు, వెంకటరమణ, శోభ, గౌసియా, సంతోష్‌కుమార్, శ్రీనివాస్, ఉన్నికృష్ణ, శ్రీనివాస్, బసవపున్నయ్య, ఆర్ఎస్ఆర్ ప్రసాద్, జయరాజ్, ప్రసాద్‌బాబు, లక్ష్మయ్య, శివరామకృష్ణ పాల్గొన్నారు.

– చర్లపల్లి, జనవరి 22

శ్రీనివాస్ నగర్ నూతన కమిటీ ఎన్నిక

మేడ్చల్ కలెక్టరేట్, జనవరి 22: నాగారం మున్సిపాలిటీ శ్రీనివాస్ నగర్ కాలనీ నూతన కమిటీ అధ్యక్షుడిగా నడాలా అశోక్ నియమితులయ్యారు. ముఖ్యసలహాదారుడిగా అన్నం రాజు శ్రీనివాస్, సలహాదారులుగా ఆర్. రాంచందర్, రమణారావు, కుమార చారి, వై.వి.వి. రంగారావు, నడాలా భిక్షపతి, ఉపాధ్యక్షులుగా వై.శ్రీనివాస్ రెడ్డి, మురళిగౌడ్, ప్రధాన కార్యదర్శిగా ఎస్.సుమంత్ కుమార్, కోశాధికారులుగా ఎస్.నర్సింహ, ఆర్.వెంకటేశ్, కార్యదర్శులుగా సత్యనారాయణ, ఆంజనేయులు, శ్రీనివాస్, హఫీసుద్దీన్, అప్పారావు, సత్యనారాయణ, వెంకటేశ్, సభ్యులుగా పలువురిని ఎన్నుకున్నారు.

దమ్మాయిగూడలో యువతి అదృశ్యం

జవహర్‌నగర్, జనవరి 22: ఇంటి నుంచి బయటకు వెళ్లిన ఓ యువతి అదృశ్యమైంది. ఈ ఘటన జవహర్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. సర్కిల్ ఇన్‌స్పెక్టర్ సీతారాం కథనం ప్రకారం... దమ్మాయిగూడలోని ఎల్ఎన్ఆర్‌కాలనీలో భియారామ్ భార్య, ముగ్గురు కుమార్తెలు, కుమారుడితో కలిసి నివాసముంటున్నాడు. స్థానికంగా కిరాణాషాపు నిర్వహిస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. భియారామ్ రెండో కుమార్తె దీపాదేవి (20)ని ఈ నెల 21న ఓ వ్యక్తి వద్ద డబ్బులు తీసుకురావాలని పంపించాడు. ఆమె తిరిగి ఇంటికి రాలేదు. దీంతో ఆమె ఆచూకీ కోసం చుట్టుప్రక్కల, బంధువుల వద్ద వెతికినా ఫలితం లేదు. కుటుంబసభ్యులు జవహర్‌నగర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

స్నేహితురాలి ఇంటికి వెళ్లిన బాలిక..

స్నేహితురాలిని కలుస్తానని చెప్పి ఇంటి నుంచి బయటకు వెళ్లిన బాలిక అదృశ్యమైంది. జవహర్‌నగర్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ సీతారాం వివరాల ప్రకారం... జవహర్‌నగర్‌లోని బాలాజీనగర్‌లో పేరుపల్లి లక్ష్మికి 18ఏండ్ల క్రితం నర్సింగరావుతో వివాహం జరిగింది. వీరికి నవదీప(15)తో పాటు ఒక కొడుకు ఉన్నాడు. భర్త నర్సింగరావుతో మనస్పర్థల కారణంగా పిల్లలతో కలిసి విడిగా ఉంటుంది. కూతురు నవదీప స్థానికంగా 9వ తరగతి చదువుతున్నది. తరచూ ఫోన్ చూస్తుండటంతో నవదీపను తల్లి మందలించింది. స్నేహితురాలి ఇంటికి వెళుతున్నానని చెప్పి బయటకు వెళ్లి తిరిగి రాలేదు. దీంతో కుటుంబసభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు దర్యాప్తు చేస్తున్నారు.

న్యూ కాలనీ కార్యవర్గం ఎన్నిక

శామీర్‌పేట, జనవరి 22 : తూంకుంట మున్సిపాలిటీ పోతాయిపల్లి న్యూ కాలనీ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా గోపు శ్రీనివాస్, ఉపాధ్యక్షుడిగా విజయభాస్కర్, ప్రధాన కార్యదర్శిగా రవికుమార్, సహ కార్యదర్శిగా బి.కిరణ్‌కుమార్, కార్యవర్గ సభ్యులుగా సంతోష్‌కుమార్, శ్యాం, బెర్నార్డ్, విజయ్‌కుమార్, భాగ్యలక్ష్మి, సువార్తను ఎన్నుకున్నారు.

విద్యార్థులకు చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్టు

చర్లపల్లి, జనవరి 22 : మేడ్చల్, మల్కాజిగిరి జిల్లా జనవిజ్ఞాన వేదిక, కాప్రా మండల కమిటీ ఆధ్వర్యంలో చెకుముకి సైన్స్ సంబురాల్లో భాగంగా చర్లపల్లి, కుషాయిగూడ, ఏఎస్‌రావునగర్ తదితర ప్రాంతాల్లోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్టు నిర్వహించారు. ఈ సందర్భంగా జనవిజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షుడు నాగరాజు, కాప్రా మండల కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు ప్రభాకర్, శ్రీనివాస్ మాట్లాడుతూ..కాప్రా మండల పరిధిలోని 55 పాఠశాలల్లో పది వేల మంది విద్యార్థులకు టాలెంట్ టెస్టు నిర్వహించామని, ప్రథమ స్థానాల్లో నిలిచిన విద్యార్థులకు ఈ నెల 27న నిర్వహించే మండల స్థాయి పరీక్షకు హాజరవుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు , జనవిజ్ఞాన వేదిక సభ్యులు పాల్గొన్నారు.

ఇంటర్ పరీక్షలకు ఏర్పాట్లు చేయాలి

సమీక్షా సమావేశం లో జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి

మేడ్చల్, జనవరి 22 (నమస్తే తెలంగాణ): జిల్లా వ్యాప్తంగా జరిగే ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలకు ఏర్పాట్లు చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టరేట్‌లో సోమవారం ఇంటర్మీడియట్ పరీక్షలపై వివిధ శాఖల అధికారుతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి మాట్లాడుతూ.. ఫిబ్రవరి 28 నుంచి మార్చి 19 వ తేదీ వరకు జరగనున్న పరీక్షల్లో 1,31,460 విద్యార్థులు హాజరు కానున్నట్లు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 140 పరీక్ష కేంద్రాలు ఉన్నాయని, ఇందులో 4 ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో మరో 136 ప్రైవేట్ కళాశాలను పరీక్షలకు ఎంపిక చేశామన్నారు. ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు నిర్వహించనున్నటు వెల్లడించారు. అలాగే ఫిబ్రవరి 1 నుంచి 15వ తేదీ వరకు రెండు సెషన్స్‌లో ప్రాక్టికల్ పరీక్షలు జిల్లా వ్యాప్తంగా ఉంటాయని వివరించారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి హరిప్రియ, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి కిషన్, జిల్లా విద్యాధికారి విజయకుమారి, అధికారులు పాల్గొన్నారు.

విద్యుత్ బిల్లులు చెల్లించవద్దు

- కాంగ్రెస్ ఇచ్చిన హామీలు నెరవేర్చాలి
- ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి
- ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పూజలు



క్యాంపు కార్యాలయంలో మాట్లాడుతున్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

ఉప్పల్, జనవరి 22 : విద్యుత్ వినియోగదారులు 200 యూనిట్ల లోపు బిల్లులు చెల్లించవద్దని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. గతంలో కాంగ్రెస్ నేతలు చెప్పినట్లుగా విద్యుత్ బిల్లులు మాఫీ చేయాలన్నారు. సోమవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆయన పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజా సమస్యల పరిష్కారానికి నిత్యం అందుబాటులో ఉంటామన్నారు. సమస్యలను తనదృష్టికి తీసుకువస్తే పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటానని తెలిపారు. ప్రభుత్వ పథకాలు అర్హులందరికి అందేలా చూస్తామని, సంక్షేమ ఫలాలు ప్రజలకు ప్రభుత్వం అందజేయాలన్నారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పని చేస్తూ, నిత్యం ప్రజల మధ్యే ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు శాంతిసాయిజెన్ శేఖర్, గీతాప్రవీణ్ ముదిరాజ్, దేవేందర్ రెడ్డి, ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ శ్రీనివాస్ రెడ్డి, జ్యోత్స్నానాగేశ్వర్‌రావు, భాస్కర్ ముదిరాజ్, డా.బీవీ.చారి, జైనవీన్, పాల్గొన్నారు.

సేవా కార్యక్రమాలు అభినందనీయం..

సామాజిక సేవా కార్యక్రమాలు అభినందనీయమని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. నాచారంలోని ప్రభుత్వ వెస్లీ స్కూల్‌లో అభివృద్ధి పనులు చేపట్టిన దాచేపల్లి ధనలక్ష్మి చారిటబుల్ ట్రస్టు చైర్మన్ శరత్‌బాబు ఆధ్వర్యంలో సోమవారం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉప్పల్ ఎమ్మెల్యే హాజరై మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాల అభ్యున్నతికి సహకారం అందించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో రాగిడి లక్ష్మారెడ్డి, నాచారం డివిజన్ కార్పొరేటర్ శాంతిసాయిజెన్ శేఖర్, నేతలు సాయిజెన్ శేఖర్, మల్లికార్జున్‌గౌడ్, డివిజన్ అధ్యక్షుడు ముత్యంరెడ్డి, మల్లేశ్ యాదవ్ పాల్గొన్నారు.

రక్తదాన శిబిరం ప్రారంభం..

కాప్రా, జనవరి 22: కాప్రా డివిజన్ సాయిరాంనగర్ బస్తీ దవాఖాన వద్ద ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ప్రారంభించారు. కాప్రాడివిజన్ బీఆర్ఎస్ నాయకుడు బైరి నవీన్‌గౌడ్ జన్మదిన వేడుకల్లో భాగంగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు బద్రుద్దీన్, భాస్కర్‌గౌడ్, కొండల్ గౌడ్, ఇంద్రయ్య పాల్గొన్నారు.

కీసరగుట్టలో ప్రత్యేక పూజలు

కీసర, జనవరి 22: కీసరగుట్ట శ్రీ భవానీరామలింగేశ్వరస్వామి ఆలయంలో స్వామివారికి మహన్యాస పూర్వక రుద్రాభిషేకం నిర్వహించారు. సోమవారం శివుడికి ఇష్టమైన రోజు కావడంతో శివభక్తులు భారీ ఎత్తున కీసరగుట్టకు విచ్చేసి స్వామివారికి పంచామృతాలతో వేదపండితుల మంత్రోచ్చరణల అభిషేకం చేశారు. అలాగే అయోధ్యలో శ్రీరాముడి విగ్రహ ప్రతిష్ఠాపన సందర్భంగా కీసరగుట్టలోని శ్రీ లక్ష్మీ నర్సింహస్వామి ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ తటాకం నాగలింగం శర్మ, ఆలయ ఈఓ నరేందర్, ఆలయ వంశపారంపర్య ధర్మకర్త రమేశ్ శర్మ, ఆలయ ధర్మకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కాలనీ ముఖద్వారం ప్రారంభం

బోడుప్పల్, జనవరి 22 : బోడుప్పల్ నగరపాలక సంస్థ 15వ డివిజన్ పరిధిలోని అయోధ్యనగర్ కాలనీ ముఖద్వారాన్ని బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జి సిగురు రేణుకరవికుమార్ ప్రారంభించారు. సొంత నిధులు రూ.2లక్షలతో ముఖద్వారాన్ని ఏర్పాటు చేసి కాలనీవాసులకు అందుబాటులోకి తీసుకువచ్చారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు శ్రీనివాస్, బోడుప్పల్ బీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మీసాల కృష్ణ, పూర్ణచందర్, శ్రీనివాస్‌రెడ్డి, సురేశ్ కుమార్ పాల్గొన్నారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

ఘట్‌కేసర్, జనవరి 22 : పోచారం మున్సిపాలిటీ.. నారపల్లి విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో మంగళవారం విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు ఏఈ వి.ప్రదీప్ కుమార్ తెలిపారు. ప్రతాపసింగారం పీడర్ పరిధిలో ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు చౌదరిగూడ, మక్త, వెంకటాపురం, కొర్రెముల గ్రామాల్లో సరఫరా ఉండదు. నారపల్లి పీడర్ పరిధిలోని నారపల్లి, వీకర్‌సెక్షన్ కాలనీ, రేవతి రైస్‌మిల్, సప్తగిరి కాలనీలకు మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 4గంటల వరకు విద్యుత్ సరఫరాను నిలిపివేయనున్నట్లు అధికారులు తెలిపారు.

నాగారం, బండ్లగూడలో..

మేడ్చల్ కలెక్టరేట్ : నాగారం సబ్ స్టేషన్‌లో మరమ్మతుల కారణంగా మంగళవారం బండ్లగూడ ఫీడర్, బాబురెడ్డి కాలనీ ఫీడర్ పరిధిలోని నాగారం, బండ్లగూడ, ప్రజాసాయి గార్డెన్‌లో విత్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు ఏఈ కామేశ్వర్‌రావు తెలిపారు. మంగళవారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 4 గంటల వరకు పలు కాలనీల్లో విద్యుత్ ఉండదని పేర్కొన్నారు.

11 కేవీ హబ్సిగూడ సెక్షన్ పరిధిలో

ఉప్పల్ : 11 కేవీ హబ్సిగూడ సెక్షన్ పరిధిలోని ఎన్‌జీఆర్ఐ సబ్‌స్టేషన్ పరిధిలో హబ్సిగూడ ప్రధాన రహదారి, హబ్సిగూడ స్ట్రీట్ నం.3 నుంచి 7, కాకతీయనగర్ ప్రాంతాల్లో ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు విద్యుత్ నిలిపివేస్తున్నట్లు హబ్సిగూడ ఏఈ ఎన్. రాంరెడ్డి తెలిపారు. అలాగే మధ్యాహ్నం 3 నుంచి సాయంత్రం 5 గంటల వరకు..11 కేవీ సీసీఎంబీ ఫీడర్ పరిధిలోని ఐఐసీటీ సబ్‌స్టేషన్ పరిధిలోని భవానీనగర్ స్ట్రీట్ నం.1 నుంచి 3, వీఎస్‌టీకాలనీ, రాజీవ్ నగర్, హెచ్ఎంటీ స్ట్రీట్ నం.1లో విద్యుత్ ఉండదు.

11 కేవీ ఉప్పల్ ఫీడర్ పరిధిలో..

11 కేవీ శిల్పారామం ఫీడర్‌లోని శిల్పారామం, హెచ్ఎండీఏ లేఅవుట్, డీమార్ట్‌లేన్ ప్రాంతాల్లో మధ్యాహ్నం 12 నుంచి 2 గంటల వరకు విద్యుత్ నిలిపివేస్తున్నట్లు ఉప్పల్ భగాయత్ ఏఈ బి.కిరణ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. 11 కేవీ ఉప్పల్ ఫీడర్ పరిధిలోని ఉప్పల్ ప్రధాన రహదారి, లక్ష్మారెడ్డికాలనీ, సూర్యనగర్, హనుమ నగర్‌కాలనీ ప్రాంతాల్లో మధ్యాహ్నం 3 నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరాను నిలిపివేయనున్నారు. ఉప్పల్ సబ్‌స్టేషన్ పరిధిలోని శ్రీకృష్ణఫార్మసీ, ఎల్ఎన్‌నగర్, దేవేందర్‌నగర్, జెర్సీ, కేకేరావు, ఎయిర్‌టెల్, ఐడీఏ ఉప్పల్ పారిశ్రామిక ప్రాంతాల్లో ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు విద్యుత్ ఉండదని తెలిపారు.

రాంపల్లిదాయర విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో..

కీసర : రాంపల్లిదాయర విద్యుత్ సబ్ స్టేషన్‌లో విద్యుత్ మరమ్మతుల కారణంగా మంగళవారం రాంపల్లిదాయర ఫీడర్‌లో విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నామని కీసర ఏఈ మురళీకృష్ణ తెలిపారు. కీసర మండల పరిధిలోని కరీంగూడ, భోగారం, రాంపల్లిదాయర, ఇండస్ట్రీయల్ ఏరియా, బర్సీగూడ, వన్నీగూడ, అగ్రికల్చరల్, హోలీమేరి కళాశాల, తిరుమల ఇంజినీరింగ్ కళాశాల పరిసర ప్రాంతాల్లో ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు విద్యుత్ సరఫరాను నిలిపివేయనున్నారు. అలాగే 33/11కేవీ కీసర విద్యుత్ సబ్ స్టేషన్ మరమ్మతుల కారణంగా మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 4గంటల వరకు కీసర గుట్ట టెంపుల్ ఏరియాల్లో విద్యుత్‌కు అంతరాయం ఏర్పడనుందని తెలిపారు.

మల్కాజిగిరి సర్కిల్ పరిధిలో..

మల్కాజిగిరి, జనవరి 22: మల్కాజిగిరి సర్కిల్ భవానీనగర్ 11కేవి విద్యుత్ ఫీడర్‌లో మరమ్మతుల కారణంగా మంగళవారం ఉదయం 10నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు విద్యుత్ సరఫరాను నిలిపివేయనున్నట్లు ఏఈ ఒక ప్రకటనలో తెలిపారు. మల్లికార్జున్‌నగర్, గౌతంనగర్, దయానంద్‌నగర్, సాయినగర్, భవానీనగర్, మధుసూదన్ నగర్, సంతోష్‌నగర్, గీతానగర్, సంజయ్‌నగర్ కాలనీల్లో విద్యుత్ సరఫరాను నిలిపివేయనున్నట్లు అధికారులు తెలిపారు.